
దీపశిఖ
శీలా సుభద్రాదేవి

"సుజాతా! అటు చూడు. ఆ అబ్బాయి ఇందాకట్నుంచీ నిన్నే చూస్తున్నాడు," మోచేత్తో పొడిచి మెల్లగా అంది ఉమ.

థియేటర్లో ఎవరన్నా తెలిసిన వాళ్ళు వచ్చారేమోనని చూస్తున్న సుజాత చటుక్కున కళ్ళెత్తి ఉమ వైపు చూసింది.

అంతవరకూ యిటే చూస్తున్న ఆ అబ్బాయి కొద్దిగా కంగారుపడి కళ్ళు అటు-ఇటూ త్రిప్పి మళ్ళీ ఆమె వైపే చూశాడు. విసుగు. కోపం. అసహ్యం కలబోసి ఆమె కళ్ళు చిట్లించటం చూసి ఒక్కసారిగా చిన్నబోయాడు.

సుజాత ఏదో గుర్తు వచ్చినట్లుగా "ఓ...." అంటూ లేచి తనవి వింతగా చూస్తున్న ఉమ చెయ్యి పట్టుకొని లాక్కెళ్ళి ఆ అబ్బాయి ప్రక్కనే కూలబడింది.

ఆమె చూపులకే చిన్నబోయిన ఆ చిన్నవాడు ఆమె తన ప్రక్కకి వచ్చి కూర్చునేసరికి బిత్తరపోతూ చూశాడు.

"నువ్వు వాసు కదూ?" సూటిగా కళ్ళల్లోకి చూసింది.

"ఆ....అవును....సుజాతవి కదూ నువ్వు?" మెల్లగా అన్నాడు.

"ఓ....నన్ను గుర్తు పట్టావన్న మాట. అయితే పిలవకుండా ఏమిటలా చూస్తున్నావ్? అది సరేలే. ఇంతకీ యిప్పుడేం చేస్తున్నావు? ఎక్కడున్నావు? ఇక్కడికి ఎప్పుడు వచ్చావు?...."

"సైలెన్స్ ప్లీజ్!" వెనక వరుసలో కూర్చున్న ఓ కాలేజీ స్టూడెంటు కాబోలు అరిచాడు.

ఆలోచనల్లో పడ్డాడతను.

'సుజాత....సుజీ....ఇప్పుడెంత బాగుంది. కాని....కాని అసలు మారలేదు యీ అమ్మాయి. చిన్నప్పటి ఆ దుడుకుతనం, అల్లరి యింకా ఎక్కువే అయినట్లుంది. పోనీ యిన్నాళ్ళకు కనుపించావు కదా-మెల్లగా మాట్లాడరాదూ....ఊహూ! సీమ టపాకాయలా టపటప లాడటమే.... అందుకే యీమెతో మాట్లాడాలంటే భయం కానీ మాట్లాడకుండా ఉండలేను. ఆ దుడుకుతనం లేకపోతే ఎంత బాగుండును. అసలు యీమె కోసమే యీ ఊరు వచ్చానని తెలుస్తే ఏమంటుందో.... విశాఖ పట్నంలో వాళ్ళక్క కనిపించి 'సుజీ ఫలానా వూర్లో ఉంది' అంటూ అడ్రసు యివ్వగానే ఎంత పొంగిపోయాడు తను. కానీ యీ అమ్మాయి ఏ మాట అనేస్తుందో ననే బెంగతో మాట్లాడాలంటే భయంగా ఉంటుంది!' ఆలోచిస్తూ సినిమా చూస్తున్నాడే కానీ మనసు గతంలోని స్మృతులను వెతుక్కుంటూ పోయింది. చిన్న

నాటి స్నేహం, ఆ ఆటలు-పాటలు అన్నీ జ్ఞాపకమొచ్చాయి.

* * *

"ఓయ్ వాసూ! నిద్ర పోతున్నావా ఏమిటి? చెప్పు సంగతులు...." అంటూ చెవి దగ్గర గట్టిగా అరచిన సుజాత గొంతు వినేసరికి ఉలిక్కి పడి గతాన్ని విడచి వచ్చాడు వాసు.

"ఏం చదువుతున్నావు? నేను బి. యస్. సి. చదువుతున్నాను. ఇదుగో యీ

"నేనేం కట్నం పుచ్చుకోను.... చూద్దువు గాని...." కళ్ళెగరేశాడు.

"పోనీ మీ నాన్న పుచ్చుకుంటాడు. నువ్వు వద్దనగలవా?"

దీనికి వాసు సమాధానం చెప్పలేదు.

"అది సరే గానీ.... మనతో చదివిన అమ్మాయిలందరికీ పెళ్ళిళ్ళు అయి పోయాయి తెలుసా?"

"అయితే ఏమిటి నీ ఉద్దేశం? నన్ను కూడా చదువు మానేసి ఎవరినో ము

---

దీపశిఖ పదిమందికీ కాంతిని పంచుతుంది.

ఆదమరచి ముట్టిన పురుగు మాడిపోక తప్పదు!

---

అమ్మాయి నా ఫ్రెండు ఉమ. తను కూడా నా క్లాసే...."

ఉమకు ప్రతి నమస్కారం చేసేసి "ఇంజనీరింగ్ కాకినాడలో చదువు తున్నాను....

"ఓ! కట్నం చదువా...."

చురుక్కున ఆమె ముఖంలోకి కోపంగా చూశాడు.

"అబ్బో....ఏం కోపం....ఇంజనీరిం గులు. మెడిసన్లు యిప్పుడు కట్నంకోసం చదివే వాళ్ళే ఎక్కువ....ఉన్న మాటకి పులుకెందుకు?"

పెట్టేసుకుని ఆ మగ మహారాజుకు సేవలు చేస్తూ ఆదర్శ పతివ్రతగా బతక మంటావా?"

వాసు నీళ్ళు నమిలాడు.

వాళ్ళ సంభాషణ వింటున్న స్నేహితు రాలు ఉమ 'అబ్బబ్బా... ఏం పిల్లరా బాబూ! పాపం ఆ అబ్బాయిని హడల గొట్టేస్తుంది మాట్లాడనీకుండా' అను కుంది లోలోపలే.

ఒక్క నిమిషం వూరుకొని "ఏం? పెళ్ళి చేసుకోకుండా అలానే ఉండి పోతావా .. " కొంచెం జంకుతూనే అన్నాడు

"ఓయబ్బో యింజనీరు బాబుకి మాట లొచ్చునే....అయినా పెళ్ళి చేసుకోక ఏం చేస్తాను కానీ. నాకు నచ్చిన గుణాలు కల వాడు భూలోకం అంతా వెతికినా దొరకటం కొంచెం కష్టమే. అటువంటి వాడు దొర కాలి కదా! అప్పటివరకూ చేసుకోను...."

"ఎలాంటి వాడో...." ఆసక్తిగా అడిగాడు.

"ఎలాంటి వాడంటావా? నన్ను గౌర వించే వాడు. నన్ను మనసున్న మనిషిగా గుర్తించే వాడు. మనిషిని స్వయంగా తెలుసుకునే చేసుకుంటాను. అవును గానీ ఏమిటి సంగతి? నువ్వు నాకు వరుని వెతకాలనుకుంటున్నావా ఏమిటి?" చిలిపిగా నవ్వింది.

వాసుకి ఏం జవాబివ్వాలో తోచ లేదు.

అంతలోనే సినిమా మళ్ళా ప్రారం భించేశారు. సుజాత మనస్సుని అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తూ గడిపేశాడు వాసు.

సినిమా పూర్తి కాగానే తన అడ్రసు యిచ్చి రమ్మని చెప్పి వెళ్ళిపోయింది సుజాత.

వెళ్ళిపోతున్న ఆమెను చూస్తుంటే నీలాకాశంలో స్వేచ్ఛగా ఎగురుతున్న రామచిలుక గుర్తుకు వచ్చింది వాసుకు.

ఆ తర్వాత సెలవులకు వాళ్ళ వూరు వెళ్తున్నపుడు ప్రతి మాటు తప్పకుండా విజయనగరం వచ్చి సుజాతను కలిసి మరీ వెళ్ళటం ఓ అలవాటుగా అయి పోయింది వాసుకు.

ఓ రోజు సాయంకాలం యింట్లో ఎవరూ లేకపోతే ఒంటరిగా గదిలో ఉండ లేక వరండాలో కొచ్చి కాంపౌండులో జాజి పందిరిలో సిగ్గు-సిగ్గుగా విచ్చుకో బోతున్న సన్నజాజుల్ని చూస్తున్న సుజాత గేటు తలుపు శబ్దం విని అటు చూసింది.

ఆమెనే తదేకంగా చూస్తూ కనిపిం చాడు వాసు.

"ఓహో! ఇంజనీరుగారా? ఎప్పుడు రాక?...." నవ్వుతూ పలకరించింది. "బయట హాయిగా ఉంది; ఉండు కుర్చీలు పట్టుకొస్తాను" అని రెండు కుర్చీలు తెచ్చి వేసింది. ఆ మొక్కల మధ్య కబుర్లు చెప్పుకుంటూ చాలా సేపు కూర్చుండి పోయారు.

చివరికి వాసు మెల్లగా తన మనసు లోని ఉద్దేశం బయట పెట్టేడు. "సుజాతా! నువ్వంటే నాకు చాలా యిష్టం. నిన్ను ప్రేమిస్తున్నాను సుజాతా!" అన్నాడు.

అనుకోని ప్రశ్నకు తెల్లబోయిన సుజాత కొంతసేపటికి తేరుకొని కిల-కిల నవ్వింది. నవ్విన పుడు ఆమె ఎర్రనైన చెక్కిళ్ళు సంధ్యారుణ కిరణాల స్పర్శతో కెంపుల్లా మెరిశాయి. ఆమె అంత ప్రస న్నంగా ఉన్నందుకు వాసు గుండె తేలి

మరి మేరేజికి తప్పకుండా రావాలి. పెళ్ళి కాగానే విజయవాడ వెళ్ళిపోతాం'' అంది. తప్పకుండా వస్తానని అతనిచేతఅనిపించు కుని గాని అతన్ని వెళ్ళనీయలేదు.

రెండు నెలలు తిరిగేసరికి వాసుపేర శుభలేఖ వచ్చింది. కాని అప్పుడు వాసుకు పరీక్షలు కావటాన వెళ్ళటం కుదరలేదు. మరో రెండు నెలలు గడిచాక అనుకో కుండా విజయవాడలో బంధువుల పెళ్ళికి వెళ్ళేపని తగిలింది.

అంతకు ముందే సుజాత ఉత్తరంరాసి యిచ్చిన అడ్రసుకూడాతీసుకొని ప్రయాణ మయ్యాడు.

''ఎవరు కావాలండీ....రండి....లోప లికి'' గుమ్మంలోనే పడక కుర్చీలో కూర్చొని చదువుకుంటున్న వ్యక్తి వాసును ఆహ్వానించాడు.

''నేను ...వాసును....''

''ఓహో .... మీరా .... మీ గురించి సుజాత చెపుతూ ఉంటుంది లెండి. కూర్చోండి .... సుజా ... నీ కోసం నీ ఫ్రెండు వాసు వచ్చాడు... "అంటూ లోప లికి పిలిచా డాయన.

కొత్త యిల్లు, కొత్త వ్యక్తిముందు కొత్తగా ఫీలవుతూ చుట్టూ దిక్కులు చూస్తూ కూర్చున్నాడు వాసు.

అంతలోనే కర్టెను తెరుచుకొనివచ్చిన సుజాత వచ్చీరాగానే ''నీ కేమన్నా బుద్ధి వుందా....మారేజికి రమ్మని అంతగా చెబితే అప్పుడు మానేసి యిప్పుడు వస్తావా?...." అంటూ వస్తూనే యుద్ధానికి తయారైనట్లుగా మొదలెట్టింది.

''సుజా నువ్వు ఆయన్ని చీవాట్లతో సత్కరించడం ఆపి, ముందు అంతగా ప్రేమతో వెతుక్కుంటూ వచ్చిన వాసు గారికి కొంచెం కాఫీ గట్రా చూడు....'' సుజాత భర్త ఆమె వాక్ప్రవాహానికి ఆన కట్ట కట్టాడు. అంతలో లేచి ''మాట్లాడు కుంటూ ఉండండి. నే నిప్పుడే అలా మా


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

గోపాలకాప్పు దగ్గరికి వెళ్ళి ఆ పని చూసు కొని వచ్చేస్తాను. మరి నే వెళ్ళివస్తాను'' అంటూ వెళ్ళిపోయాడు.

వెళ్ళిపోతున్న అతణ్ణిచూస్తూ వాసు తెల్లబోయాడు. అతనికి ఏదోస్ఫురించింది. చటుక్కున సుజాత ముఖం చూశాడు. కాని ఆమె ముఖంలో అతననుకున్న మార్పు రాలేదు.

''అదేం ముఖం అలాపెట్టావు? ఓ... నీ ఆలోచనేమిటో తెలిసింది లే. ఆయనకి మనమీద అనుమానం ఉందేమోననుకుం టున్నావు కదూ! లేదు వాసూ! ఆయనకు మనకథంతా -అంటే చిన్నప్పటినుండి యిప్పటివరకు జరిగినదంతా తెలుసు. ఒక విషయం గుర్తుంచుకో వాసూ! ఆయనను నేను కోరి చేసుకున్నాను....'' గర్వంగా నవ్వింది.

''మన కథంతా.... తెలుసా?....'' సుజాత అతనికి అర్థంకాలేదు. ఆమె మేడ పైనా, తను క్రింద నేలమీద ఉన్నట్లని పించింది. సుజాత సహజ జలప్రవాహం. దానికి ఎవ్వరూ ఆనకట్ట కట్టలేరు. ఆమెకు హద్దులు ఏర్పరచగలవారు ఎవ్వరూ లేరు. ఆమె నెవ్వరూ శాసించలేరు. ఆమె అంద రినీ శాసించాలి....ఆమె మనుషుల్నే కాదు. చివరికి విధినికూడా డామినేట్ చేయగల దేమో....'' ఆమె ముఖంలోకి చూస్తున్న వాసుకు ఆమె ముందు నిలుచోవడం సాధ్యం కాదనిపించింది.

ఎప్పుడూ లేనిది వెళ్లొస్తానని చెప్పి లేచి చేతులు రెండూ జోడించి నమ స్కారం చేసి గబగబా అరుగుదిగి వెళ్ళి పోయాడు.

*

ఈ క్వాలిటీ

● రోగి తరపున :— మరీ సిరసంగా వుంటోందండీ మా తాతగారికి.

బిజీ డాక్టర్ :—పిండి పదార్థాలుండే పండ్లివ్వండి.

రోగి తరపున :—తినేందుకు పళ్ళు లేవండీ.

బిజీ డాక్టర్ :—అయితే మెత్తగా రుబ్బిన బియ్యప్పిండి రోజూ మూడు పూట్ల మూడు చెంచాలివ్వండి.

'అనుపమ,